ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -170 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం 27 సెప్టెంబర్ 2025

# మౌలిక వసతుల్లో నంబర్ 2 మనమే

- నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది
- నాణ్యమైన లాజిస్టిక్స్ వచ్చేలా ప్రణాళికలు
- లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని
- వైకాపా హయాంలో దెబ్బతిన్న ఇమేజ్
- త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. మిగతా 2లో...



# భారత ఫార్మాకు ట్రంప్ షాక్..

## మందులపై 100 శాతం సుంకాలు!


2లో.

- ఔషధాల దిగుమతిపై 100 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటన
- అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- అమెరికాలో ప్లాంట్లు నిర్మించే కంపెనీలకు సుంకాల నుంచి మినహాయింపు
- ట్రంప్ నిర్ణయంతో భారత ఫార్మా ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం
- భారత ఫార్మా కంపెనీల ఆదాయంలో సింహభాగం అమెరికా మార్కెట్ నుంచే

# సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు సీబీఐకి


2లో.

- మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్
- సుగాలి ప్రీతి కేసులో కీలక ముందడుగు
- దర్యాప్తును సీబీఐకి అప్పగించిన ఏపీ ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన హోమ్ శాఖ
- గతంలో హామీ ఇచ్చిన పవన్ కల్యాణ్
- హామీ మేరకు దర్యాప్తు బదిలీ చేస్తూ నిర్ణయం



# అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

## ఆంధ్రా వర్సిటీ విషయంలో ఆందోళన సరికాదు - అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ- వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ. మిగతా 2లో...

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

- బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు
- 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలి: హైకోర్టు

**హైదరాబాద్ సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ శుక్రవారం సాయంత్రం జీవోను విడుదల చేసింమిగతా 2లో...



# స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో

- బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం
- మాజీసిఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా
- మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం


2లో.

# దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల దోషి అసదుల్లా అక్తర్ ఉరిశిక్షపై సుప్రీంకోర్టు స్టే

- ఉరిశిక్ష అమలుపై తాత్కాలికంగా స్టే విధించిన సుప్రీంకోర్టు
- నిందితుడి ప్రవర్తన, మానసిక స్థితిపై నివేదికలు కోరిన ధర్మాసనం
- ఎనిమిది వారాల్లోగా నివేదికలు ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- తదుపరి విచారణను 12 వారాలకు వాయిదా వేసిన కోర్టు


4లో.

# కాళేశ్వరం కేసులో రంగంలోకి సీబీఐ బృందాలు!

- కీలక నివేదికలు ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ
- జస్టిస్ పీసీ ఘోష్, ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ నివేదికల సేకరణ
- నివేదికల పరిశీలన తర్వాత ప్రాథమిక విచారణపై నిర్ణయం
- కేసు నమోదుకు కేంద్రం, గవర్నర్ అనుమతులు కీలకం



# జీఎస్టీ సంస్కరణలతో 8వేలకోట్ల లబ్ది

## శాసనసభలో బిల్లుకు ఆమోదం

### పలు బిల్లులకు సభ ఆమోదముద్ర

**అమరావతి, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** : నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ది చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు- వివరించారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలోమిగతా 2లో...



# భారత ఫార్మాకు ట్రంప్ షాక్..

## మందులపై 100 శాతం సుంకాలు!

**హైదరాబాద్ సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఫార్మా రంగానికి భారీ షాక్ ఇచ్చేలా సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతిపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. అయితే, అమెరికాలో తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు ఈ సుంకాల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. "అమెరికాలో ఫార్మాస్యూటికల్ తయారీ ప్లాంట్‌ను నిర్మించని ఏ కంపెనీ దిగుమతి చేసుకున్నా, 2025 అక్టోబర్ 1 నుంచి 100 శాతం సుంకం విధిస్తాం. ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించినా లేదా నిర్మాణంలో ఉన్నా ఈ సుంకాలు వర్తించవు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దేశీయ తయారీని ప్రోత్సహించడం, ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడంతో పాటు జాతీయ భద్రత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. ఔషధాలతో పాటు కిచెన్ కేబినెట్లు, ఫర్నిచర్, భారీ ట్రక్కుల వంటి ఇతర వస్తువులపైనా ఆయన దిగుమతి సుంకాలను పెంచారు. ఈ నిర్ణయం భారత్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే భారత ఫార్మా ఉత్పత్తులకు అమెరికానే అతిపెద్ద ఎగుమతి మార్కెట్. ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన మొత్తం 27.9 బిలియన్ డాలర్ల ఫార్మా ఎగుమతుల్లో సుమారు 31 శాతం, అంటే 8.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 77,231 కోట్లు) విలువైన ఉత్పత్తులు అమెరికాకే వెళ్లాయి. అమెరికాలో వినియోగించే జెనరిక్ మందుల్లో 45 శాతానికి పైగా భారత్ నుంచే సరఫరా అవుతున్నాయి. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్ లైఫ్‌సైన్సెస్ వంటి అనేక ప్రముఖ భారతీయ కంపెనీలు తమ ఆదాయంలో 30 నుంచి 50 శాతం వరకు అమెరికా మార్కెట్‌పైనే ఆధారపడి ఉన్నాయి.

ప్రస్తుతానికి ఈ సుంకాలు బ్రాండెడ్, పేటెంట్ మందులకే పరిమితమని చెప్పినప్పటికీ, భవిష్యత్తులో కాంప్లెక్స్ జెనరిక్స్, స్పెషాలిటీ మందులపైనా ఈ ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఈ సుంకాల వల్ల అమెరికాలో మందుల ధరలు విపరీతంగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీయడంతో పాటు ఔషధాల కొరత కూడా ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే తక్కువ లాభాలతో పనిచేస్తున్న భారత కంపెనీలకు ఈ అదనపు భారం మోయలేనిదిగా మారవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కాళేశ్వరం కేసులో రంగంలోకి సీబీఐ బృందాలు!

**హైదరాబాద్ సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న అవకతవకల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఎట్టకేలకు రంగంలోకి దిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు, ఈ కేసులో ప్రాథమిక ఆధారాల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే దర్యాప్తునకు సంబంధించిన కీలక సమాచారాన్ని, నివేదికలను తమకు అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి గురువారం సీబీఐ అధికారులు లేఖ రాసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ), రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలన్నింటినీ తమకు పంపించాలని సీబీఐ తన లేఖలో కోరినట్లు సమాచారం. ఈ పరిణామంతో సీఎస్ సంబంధిత శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సెప్టెంబర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అధికారికంగా లేఖ రాసింది. గత కేసీఆర్ ప్రభుత్వం సీబీఐ విచారణలకు అనుమతి నిరాకరిస్తూ జారీ చేసిన జీవో 51ని పక్కనపెట్టి, కేవలం కాళేశ్వరం కేసుకు మినహాయింపునిస్తూ రేవంత్ సర్కారు జీవో 104ను విడుదల చేసింది.ప్రభుత్వం నుంచి అందే నివేదికలను సీబీఐ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వాటిలో నేరాన్ని నిరూపించే ప్రాథమిక సమాచారం ఉందని నిర్ధారణకు వస్తే, న్యాయవిభాగం సలహా తీసుకుని ప్రాథమిక విచారణ (పీఈ) నమోదు చేస్తారు. ఈ కేసులో పలువురు ప్రభుత్వ అధికారులు, ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్ర ఉన్నందున పూర్తిస్థాయిలో కేసు నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. అవినీతి నిరోధక చట్టం కింద దర్యాప్తు ప్రారంభించాలంటే కేంద్రం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా, ప్రజాప్రతినిధులపై కేసు నమోదు చేయాలంటే గవర్నర్ అనుమతి కూడా అవసరం. ఈ చట్టపరమైన ప్రక్రియలన్నీ పూర్తయ్యాకే సీబీఐ పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మౌలిక వసతుల్లో నంబర్ 2 మనమే

**(మొదటి పేజి తరువాయి)** రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739



కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హర్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశముంది. రైల్వేలో హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలపై దృష్టి సారించాం. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలి. లాజిస్టిక్స్‌పై రూ.2.5లక్షల కోట్లు- ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న అనేక కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం అని అన్నారు..

# జీఎస్టీ సంస్కరణలతో 8వేలకోట్ల లబ్ది

**(మొదటి పేజి తరువాయి)** ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ- సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కు శాసన మండలి ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో పాటు- పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సీఎంతో పాటు- మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు' అని పయ్యావుల తెలిపారు. నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని. భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్తి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరించారు.

# పవన్ కల్యాణ్ కు అస్వస్థత..

**అమరావతి, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. గత కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఆయన, మెరుగైన వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

వివరాల్లోకి వెళితే, పవన్ కల్యాణ్ గత నాలుగు రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. జ్వరంతో పాటు తీవ్రమైన దగ్గు కూడా ఉండటంతో ఆయన నీరసించిపోయినట్లు తెలుస్తోంది. మంగళగిరిలో చికిత్స తీసుకుంటున్నప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో, హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. దీంతో ఆయన ఈరోజు మంగళగిరి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు.ఆరోగ్యం సహకరించకపోయినా, పవన్ కల్యాణ్ తన అధికారిక విధులకు ఆటంకం కలిగించలేదు. తీవ్రమైన జ్వరంతో బాధపడుతూనే సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. ఆ రోజు రాత్రి నుంచి జ్వరం తీవ్రత మరింత పెరిగినట్లు సమాచారం. అయినప్పటికీ, రెండు రోజుల క్రితం తన శాఖకు సంబంధించిన అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష జరిపినట్లు జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. నాలుగు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో, పూర్తిస్థాయి వైద్య పరీక్షల కోసం ఆయన హైదరాబాద్ వెళుతున్నారు.

# సుగాలి ప్రీతి కేసుదర్యాప్తు సీబీఐకి

**అమరావతి, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో సంచలనం సృష్టించిన సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్ ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఏళ్లుగా విచారణలో ఉన్న ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఇకపై సీబీఐ చేపట్టనుంది.

వివరాల్లోకి వెళితే... 2017 ఆగస్టులో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో సుగాలి ప్రీతి మృతికి సంబంధించి కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, అనేక అనుమానాలు, ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలనే డిమాండ్లు బలంగా వినిపించాయి.కాగా, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ మేరకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలుస్తామని, ఈ కేసును సీబీఐకి అప్పగించి నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని ఆయన గతంలో పలు సందర్భాల్లో భరోసా ఇచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ హామీని నెరవేరుస్తూ దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడం గమనార్హం. ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలను రాష్ట్ర పోలీసులు సీబీఐకి అందజేయనున్నారు.

# అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు- తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు- మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని..వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# స్పీకర్ ఎందుకు వారించలేక పోయారో

**బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం**

**మాజీసీఎం, నటుడు చిరంజీవిని అవమానించినా లెక్కలేదా**

**మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం**

**అమరావతి, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్)::** అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చున్నాడని అవమానించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు. మండలిలో ఇదే అంశంపై ప్రశ్నిస్తే సమాధానం లేదు. నిన్న అసెంబ్లీ సముదాయంలో ఒక బిల్డింగ్ ప్రారంభించారు. ఆ శిలాఫలకాల మీద వాళ్లకు సంబంధించిన ముఖ్యుల పేర్లు వేయించారు, ఎక్కడా చైర్మన్ పేరు లేదు. వీరికి రాజ్యాంగ వ్యవస్థల మీద గౌరవం లేదు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు లోక్ సభ స్పీకర్ వచ్చారు. ఆ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, కౌన్సిల్ డిప్యూటీ- స్పీకర్ లకు ఆహ్వానించారు. కనీసం సంప్రదాయం ప్రకారం అయినా గౌరవించాలి. జీవో 59 ప్రకారం మండలి చైర్మన్ ను ఆహ్వానించాలి. ప్రయారిటీ- ఆఫ్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తున్నారు. ఇది జేబు సంస్థా లేక టీ-డీపీ ఆఫీసా. అసెంబ్లీని రాజకీయాలకు వాడుకోవటాన్ని ఖండిస్తున్నాం. సభ్యులకు పెట్టిన క్రీడా పోటీ-ల్లో కూడా చైర్మన్ ను గౌరవించలేదు. దీనికి ఎవరు బాధ్యులు అని సీఎం సమాధానం చెప్పాలి. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. దేవాలయం లాంటి ప్రాంగణాన్ని కాపాడుకోవాలి. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు నిరసనలు కొనసాగుతాయని బొత్సహెచ్చరించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**(మొదటి పేజి తరువాయి)**

డెడికేటెడ్ కమిటీ సిఫార్సుల మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసింది.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఇటీవల మంత్రి మండలి నిర్ణయించింది. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్ల కోసం జీవో జారీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

# గిరిజనుల సమగ్రాభివృద్ధికి పీఎం విశేష కృషి... : జిల్లా అధ్యక్షులు





**మహానంది, సెప్టెంబర్26, (రిపబ్లిక్ న్యూస్):** గిరిజనుల అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశేష కృషి చేస్తున్నారని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు.శుక్రవారం బి జె పి జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మేమిన్ షభానా తో కలసి శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ సూపరెంటెంట్ శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం క్షేత్ర పరిధిలోని గోశాల వద్ద పరిసరాలను పరిశుభ్రం చేశారు.అనంతరం మహానంది సమీపంలోని చెంచు గూడెంలోని గిరిజనులకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.గిరిజనులకు బీజేపీ జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, గిరిజన సాధికారత,అభివృద్ధి గొప్ప పురోగతిని సాధించాయన్నారు. గిరిజన జాతికి చెందిన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత పీఎం నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ఇతర పార్టీల నాయకులుగా కాకుండా తన జన్మదినంను అంగు ఆర్భాటం లేకుండా గిరిజన ప్రాంతాలను నాయకులు సందర్శించి వారి యోగా క్షేమలు ఆరా తీసి ,జీవన ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ప్రధాని మోడీ తెలిపారన్నారు. త్వరలో మరొకసారి గిరిజన గూడెం సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేంద్రా రెడ్డి, నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చింతా నాగేశ్వరావు,మహానంది,బండి ఆత్మకూరు మండలం బిజెపి అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలముని, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి









**పాములపాడు సెప్టెంబర్-26 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడులోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో రజక సంఘం మండల అధ్యక్షుడు- వి.రామకృష్ణుడు, మాజీ మండల అధ్యక్షుడు- సి.ధర్మయ్య ల ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాల నాయకులతో కలిసి వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. మొదట చాకలి ఐలమ్మ చిత్రపటానికి మండల అధ్యక్షుడు వి.రామకృష్ణుడు, మాజీ అధ్యక్షుడు సి.ధర్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు- ఎం.వెంకట రమేష్, మాల మహానాడు అధ్యక్షుడు- కలబండి.అంకన్న, తదితర రజక సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు వి.రామకృష్ణుడు, సి.ధర్మయ్య లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల "చాకలి ఐలమ్మ" అని అన్నారు.ఆనాటి కాలంలో తెలంగాణలో రెడ్లు మరియు కటారులకు పోరాటంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన జరిగింది ఊ పోరాటంలో తన కుటుంబ సభ్యులను బలిగా పెట్టి పోరాటం చేసింది పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగింది. కనుక ఆ రోజుల్లో వీరనారిగా పేరొందినటువంటి చాకలి ఐలమ్మ అప్పటినుంచి ఇప్పటివరకు చాకలి ఐలమ్మను ఏ ప్రభుత్వం కూడా ఇంతవరకు పట్టించుకోలేదు నాటి తెలంగాణ రాష్ట్రం సీఎం- రేవంత్ రెడ్డి వీరనారీ ఐలమ్మ విగ్రహలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా హైదరాబాదులో ఏకంగా ఒక యూనివర్సిటీకి ఆమె పేరు పెట్టడం గర్వకారణం అన్నారు. ఈరోజు అన్ని వర్గాల వారు ఐలమ్మ కోసం శుభాకాంక్షలు తెలియజేసి, వీధి వీధినా విగ్రహాలు పెట్టడం జరుగుతున్నది. కనుక ఏపీలో కూడా వీరనారి ఐలమ్మ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఆమె జయంతిలను, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుచున్నాము. ఈ రజక సంఘం నాయకులు లింగస్వామి, భీముడు, శివ, పాండు, తిమ్మయ్య, ప్రసాద్, మాల మహానాడు నాయకుడు మేకల.జాన్ బాబు, పాల్గొనడం జరిగింది.

# మ్యాజిక్ డ్రైన్ పై పరిశీలన



**మహానంది, సెప్టెంబర్26, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైల నియోజకవర్గం మహానంది మండల పరిధిలోని గాజులపల్లి రైల్వే స్టేషన్ లో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం పై శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన జరిగింది.శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ,కేసి కెనాల్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అస్లాం బాషా అధ్యక్షతన గ్రామంలో రాష్ట్రస్థాయి ఎన్ ఆర్ జి ఎస్ క్యూ సి గోపిచంద్, పిడి సూర్య నారాయనరావు వారి బృందం రాయల సీమ నుండి వచ్చిన వారికి శిక్షన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కాఆర్యక్రమంలో ఎంపిపి యశశ్విని రెడ్డి, ఎంపిడిఓ మహమ్మద్ దౌలా, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాయపల్లె గ్రామానికి సిమెంట్ రోడ్డు వేయాలి





**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం,ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయాలని స్కూల్ పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఈ నీళ్లలోనే నడుచుకుంటూ పోవాలి, రైతులు కానీ ఈ నీళ్లలోనే నడుచుకుంటూ వెళ్లాలి గుంతలు ఎక్కువ గా ఉన్నాయి టూవీలర్లు ఇక్కడ స్లిప్ పై పడుతుంటారు, స్కూలు పిల్లలు ఇక్కడ జారి పడుతుంటారు, బస్సు కూడా గడివేములకు పోవాలన్న ఈ రోడ్డు మార్గం లోనే పోవాలి, చిన్నపాటి వర్షానికి కూడా నీళ్లు రోడ్డుపై గుంతలు పడి నీళ్ళు ఆగుతున్నాయి, రాష్ట్ర ప్రభుత్వానికి తిప్పాయపల్లె గ్రామస్తులు రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది. దీనిపై ఉన్నత అధికారులు ప్రభుత్వము మా ఊరికి గడివేముల వెళ్లడానికి ఇది మెయిన్ రోడ్డు కాబట్టి మాపై దయవుంచి రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము

# పరిశ్రమలు రాష్ట్రం విడిచి తరలిపోయేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించింది :మంత్రి టి.జి భరత్

## 20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీకి వాలంటీర్స్ జాబ్‌లే గుర్తొస్తాయి

## శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చలో మాట్లాడిన మంత్రి టి.జి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 26)** 20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీ నేతలు వాలంటీర్ ఉద్యోగాలే అనుకుంటారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై జరిగిన షార్ట్ డిస్కషన్‌లో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ద్వారా 16 వేల మంది ఉద్యోగాలు పొందారన్నారు. సచివాలయం సమీపంలో నిర్వహించిన వేడుకకు డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. మాటిచ్చిన విధంగా తప్పకుండా 20 లక్షల ఉద్యోగాలు కల్పించితీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. ఇప్పటికే పది లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన 13 లక్షల కోట్ల ఎంఓయూల్లో ఏవీ గ్రౌండ్ అవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీస్‌ను తరిమేశారని ఆయన వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేరుగాంచిన అమరరాజ కంపెనీకి ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు.

# జిఎస్టి స్లాబ్ లో తరగతులపై అవగాహన





**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండల కేంద్రంలోశుక్రవారం,జీఎస్టీ అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న నాలుగు స్లాబుల స్థానంలో కేవలం రెండు స్లాబులు 12% మరియు 5% తీసుకువచ్చినందున జివిస్టి తగ్గుదలపై ప్రజల నిత్యజీవితంలో వినియోగించే వస్తువుల రేట్లు తగ్గింపు కారణంగా ప్రజలు లబ్ధి పొందడానికి పై ప్రజలకు విరివిగా అవగాహన కల్పించిన నిమిత్తం మరియు జిఎస్టి సంస్కరణ ప్రయోజనాలను తెలియజేయడానికి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ కార్యక్రమంలో గ్రామ మండల జిల్లా స్థాయిలో దసరా నుండి దీపావళి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగినది అందులో భాగంగా శుక్రవారం నాడు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్( జిఎస్టి) నిర్మల మండల పరిషత్ కార్యాలయం మరియు గ్రామ సచివాలయం ఓర్వకల్లు యందు సమావేశమై జిఎస్టి స్లాబ్ ల తరుగుదలపై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి వెంకట రమణయ్య,పంచాయతి కార్యదర్శి నాగరాజు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# గిరిజనులకు వైద్యసేవలు



**మహానంది, సెప్టెంబర్26, (రిపబ్లిక్ న్యూస్).** మహానంది సమీపంలోని చెంచు లక్ష్మీ గిరిజన గూడెంలోని వారికి వైద్యసేవలు అందించినట్లు ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిమ్మాపురం ప్రభుత్వ వైద్యశాల నుండి అక్కడికి చేరుకుని పంచాయితీ సెక్రటరీ కాలువ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఫార్మసీ అధికారి చంద్ర శేఖర్,ఇంజనీర్ అసిస్టెంట్ అజయ్ కుమార్ రెడ్డి,ఏ ఎన్ ఎం మహాలక్ష్మి, ల్యాబ్ అసిస్టెంట్ సికిందర్,, విజయ్, ఆశావర్కర్లు కుమారి, వెంకట లక్ష్మీ, గూడెం పెద్ద శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణల రూప శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 26)** ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ ని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ 93 వ జయంతి కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన్మోహన్ సింగ్ ని రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని, మన్మోహన్ సింగ్ సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలియజేశారు. ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్ గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో మన్మోహన్ సింగ్ సంస్కరణలు కీలకమనీ, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ %అ%కే దక్కుతుందని, డాక్టర్ మన్మోహన్ సింగ్ హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించిందని, సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని తెలియజేశారు. ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలవాలని కోరుచున్నానని సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, నాగన్న, జమ్మన్న, మారెన్న మొదలగువారు పాల్గొన్నారు.

# వ్యాపారులకు రూ.50 వేల వరకు రుణాలు

## - కమిషనర్ ఎన్ గంగిరెడ్డి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు కమిషనర్ ఎన్. గంగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పీఎం స్వనిధి 2.0 పథకం కింద వీధి వ్యాపారులకు రూ.15,000 నుండి రూ. 50,000 వరకు రుణాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులు స్వీకరించేందుకు ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్త మున్సిపల్ కార్యాలయంలో 'లోక్ కళ్యాణ మేళా' నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన గౌరు దంపతులు



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారంనేడు రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునీ విజయవాడ లోని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులపై చర్చించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి కలవడం జరిగింది

# అనాధ వృద్ధురాలకి అంతక్రియలు

## - పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్) :** ఎమ్మిగనూరు మండలంలో వసంతమ్మ (63) అనే వృద్ధురాలు నిన్నటి రోజున అనారోగ్యంతో చనిపోగా నేడు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ మల్లెల అల్వెట్ రాజు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు గోనెగండ్ల బైపాస్ లో ఉన్నటువంటి బీసీ స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు, వసంతమ్మ 63 సంవత్సరాలు భర్త విడిగా రాముడు తనకు రక్తసంబంధీకులు గానీ బంధువులు గాని ఎవ్వరూ లేరు ఎమ్మిగనూరు ఎద్దుల మార్కెట్ దగ్గర కొన్ని సంవత్సరాల నుంచి బాడీగా ఇంట్లో ఉంటూ ఈ మధ్యకాలంలో హెచ్బిఎస్ కాలనీ ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నివాసం ఉండటానికి ఇల్లు మారింది అక్కడున్న వృద్ధురాలు యొక్క విషయాన్ని ఆశ్రమం నిర్వాహకులు తెలపగా సింగనేటి నరసన్న సభ్యులు వెళ్లి చూసి అనారోగ్యంతో ఉన్నదా అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ జనరల్ కు తీసుకెళ్లడం జరిగింది, తను చనిపోయిందని డాక్టర్లు తెలిపారు, డాక్టర్లు పోలీసు వారికి సమాచారం అందించారు కేసు దర్యాప్తు చేయగా తన బంధువులు గాని తనకు సంతానంగానే ఎవరు లేరని పోలీసులు తెలపరిచారు, పోలీసులు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారికి తెలపగా టౌన్ అధ్యక్షులు అబ్రహం టౌన్ ఉపాధ్యక్షులు శిక్షావలి, వృద్ధురాలు కి పూలమాలవేసి అంతక్రియలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో హెచ్ఎంబి అంబులెన్స్ సర్వీస్ డి.భాష, విఐపి వలి, రాజేష్, రాజు, ఇతరులు పాల్గొన్నారు

# అత్యవసర సేవలకు డయల్ 112 కు కాల్ చేయండి.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 26)** గొడవలు, తగాదాలు, కుటుంబ సమస్యలు , అనుమానాస్పద వ్యక్తుల కదలికల వివరాలు ఎదైనా మీ దృష్టికి వచ్చినా కూడా వెంటనే డయల్ 112 కి జిల్లా ప్రజలు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డయల్ 112 కు కాల్ చేసినా వెంటనే స్పందించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ వారు కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను తెలుసుకుని, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డయల్ 112 హెల్ప్ లైన్ నెంబర్ 24%శ%7 కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమై అందుబాటులో ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ సిబ్బందికి క్షణాల్లో సమాచారం వెళుతుందన్నారు. జిల్లాలోని ప్రజలు గతంలో పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న డయల్ 100 నంబర్ కు బదులు హెల్ప్ లైన్ నెంబర్ డయల్ 112 నంబర్ గా ప్రభుత్వం మార్చడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి డయల్ 112 హెల్ప్ లైన్ నెంబర్ సద్వినియోగం చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించి పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోని గ్రామాలు, పట్టణ శివార్లలో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోవడం , దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరిగే అవకాశం ఉందని , తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని, నది తీరా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా ఎదైనా సమస్యలుంటే వెంటనే డయల్ 112 కి సమాచారం అందించాలని విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మెగా డీఎస్సీ-2025 విజేతలుగా నియామక పత్రాలు అందుకున్న పల్లెటూరి ఆణిముత్యాలు పాములపాడు షేక్.అన్వర్ భాష, కంబాలపల్లె వి.నరేంద్ర ప్రసాద్.



**పాములపాడు సెప్టెంబర్-26 రిపబ్లిక్ న్యూస్:-** అమరావతిలో మెగా డీఎస్సీ–2025 విజేతలతో నిర్వహించిన సభలో పల్లెటూరి ఆణిముత్యాలు నంద్యాల జిల్లాలోని, పాములపాడుకు చెందిన షేక్.మహబూబ్ బాషా కుమారుడు షేక్.అన్వర్ భాష, కంబాలపల్లె గ్రామానికి చెందిన వి.లింగన్న కుమారుడు వెంకట నరేంద్ర ప్రసాద్ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ %డ% న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి. ఫరూక్, పాణ్యం నియోజవర్గ ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి, కర్నూలు జిల్లా డీఈవో– శామ్యూల్ పాల్ లు మెగా డీఎస్సీ – 2025 ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, మెగా డీఎస్సీ విజేతలుగా నియామకపత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులు నందికొట్కూరు నియోజవర్గంలోని, పాములపాడు గ్రామ షేక్.అన్వర్ భాష, కంబాలపల్లె గ్రామ వి.నరేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ మెగా డీఎస్సీ విజేతలకు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతే, ఐటి శాఖ %డ% విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా– 15,941 మంది ఉపాధ్యాయులను ఒకేసారి అపాయింట్ మెంట్ ఇచ్చిన ఘనత నారా లోకేష్ కే దక్కుతోందనీ అన్నారు. మాకు వచ్చిన మంచి ఉపాధ్యాయ వృత్తిని న్యాయబద్ధంగా, నిస్వార్థంగా, కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా, మతసామరస్యంతో మానవత్వంతో విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి భావి భారత పౌరులుగా ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడమే మా కర్తవ్యం మా విధి అని అన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కి, రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ధన్యవాదాలు తెలుపుతూ, మరియు ఇప్పుడు మెగా డీఎస్సీలో విజేతులుగా గెలుపొంది ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న తోటి స్నేహితులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు, తెలియజేశారు.

# స.హ. చట్టం వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి.. కె .అల్తాఫ్



**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**ప్రభుత్వమే సహ చట్టం వారోత్సవాలను నిర్వహించాలనిప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె . అల్తాఫ్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం – 2005, అక్టోబర్ 12వ తేదీన అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె . అల్తాఫ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ కి వినతి పత్రం అందజేశారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా ఐక్యవేదిక బృందం కలిసి ఆయనకు శాలువా, మెమంటో తో సత్కరించారు. అనంతరం సాహిత్యాన్ని జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివుడు మాట్లాడుతూ
ప్రజలకు జవాబుదారీతనంగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలన్నారు. సమాచారాన్ని కోరిన ప్రజలకు సకాలంలో అందించాలని తెలియజేశారు. ప్రయోజనాలను ప్రాముఖ్యతను ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా అవగాహన కల్పించాలని తెలియజేశారు.సమాచార హక్కు చట్టం, గ్రామ సభలు, రాజ్యాంగంపై అవగాహన వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామని కలెక్టర్ కి ఐక్యవేదికను పరిచయం చేసారు. ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ను కోరగా... ప్రభుత్వం ద్వారా నిర్వహించే కార్యక్రమాలను తప్పక నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే. సుబ్బరాయుడు , కోశాధికారి టీవీ రెడ్డి , జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ శంకర్ గౌడ్, కె.ఎల్.యన్. ప్రసాద్,భీమ్ సేన్ రావు , డాక్టర్ ఎం ఎన్ బృంద, బసప్ప తదితరులు పాల్గొన్నారు
.

# వడ్డెర్లకు రాయల్టీలో పూర్తి మినహాయింపునివ్వండి

## - ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం ,సత్యసాయి జిల్లాలో చాలామంది వడ్డెర కులస్తులు నిరుపేదలుగా ఉన్నారని వీరికి రాయల్టీలో మినహాయింపు ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు. విజయవాడలో జరుగుతున్న శాసనసభ సమావేశంలో శుక్రవారం వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలామంది వడ్డేర్లు నిరుపేదలుగా ఉంటూ పగలంతా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఎన్ టి రామారావు ఎంతో మంచి ఉద్దేశ్యంతో వడ్డెర్లకు రాయల్టీని పూర్తిగా మినహాయించారని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఒక్కొక్క ట్రాక్టర్ పై రూ.1000 రూపాయలు రాయల్టీని విధించారని ప్రస్తావించారు. వడ్డెర్లు రోజంతా పనిచేస్తే 1000 రూపాయలు మాత్రమే కూలి వస్తుందని ఈ రాయల్టీ విధించడం వల్ల వారికి వచ్చే కూలీ వారికి ఏమాత్రం మిగలకుండా వారి కుటుంబ పోషణకు చాలా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వడ్డెర్ల జీవనభృతికి అడ్డంగిగా మారిన రాయల్టీని మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల దోషి అసదుల్లా అక్తర్ ఉరిశిక్షపై సుప్రీంకోర్టు స్టే

**సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో దోషిగా తేలిన అసదుల్లా అక్తర్‌కు విధించిన మరణశిక్ష అమలుపై సుప్రీంకోర్టు గురువారం తాత్కాలికంగా స్టే విధించింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అక్తర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. నిందితుడికి సంబంధించిన పలు అంశాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించింది.
జైలులో అక్తర్ ప్రవర్తన, అతడికి అప్పగించిన పనుల గురించి జైలు సూపరింటెండెంట్, ప్రొబేషన్ అధికారులు నివేదిక ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. అదేవిధంగా, అక్తర్ మానసిక స్థితిపై ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నివేదిక తీసుకోవాలని సూచించింది. ఈ నివేదికలన్నింటినీ ఎనిమిది వారాల్లోగా తమకు సమర్పించాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను 12 వారాలకు వాయిదా వేసింది.

# గుత్తి కోటను సందర్శించిన డాక్టర్ హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు

## పురాణతన కట్టడాలు చారిత్రక ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయి

**గుత్తి సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి కోటను సందర్శించిన డాక్టర్ హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు. ఈ రోజు ఉదయం 9.30 గంటలకు గుత్తి కోట ఫిరంగుల దగ్గర గుత్తి మునిసిపల్ కమీషనర్ శ్రీ జబ్బార్ మియా బాల్య మిత్రులు శ్రీ హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా స్వాగతం పలికిన గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు గుత్తి కమీషనర్ జబ్బార్ మియా ఆహ్వానం గుత్తి కోటను చూసేందుకు కుటుంబ సభ్యులతో వచ్చామని, ఇక్కడ ఉన్న పురాతన కట్టడాలు, చారిత్రక ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయని తెలియజేశారు. గుర్రపుశాల సినిమా సెట్టింగ్ను తలపిస్తుందని, కోట పైకి వెళ్ళడానికి రహదారి వేస్తే ప్రతి రోజు వేల సంఖ్యలో పర్యాటకు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. పత్తికొండలో సర్ ధామస్ గారి



విగ్రహం, వారి పేరుమీద తోట భావి ఉన్నాయని ఈ రోజు గుత్తి కోటలో వారి సమాధి చూడడం అదృష్టంగా ఉందని తెలిపారు. గుత్తి మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ జిల్లా లోనే అతి పెద్ద పర్యాటక కేంద్రం ఈ గుత్తి కోట అని అనంతపురం జిల్లా నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ గా బదిలీ వెళ్లిన శ్రీ వినోద్ కుమార్ వీడ్కోలు సభలో జిల్లా లో తను పనిచేసినకాలంలో గుత్తి కోటలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం తనుకు అనుభూతిని, ఆనందాన్ని ఇచ్చిన



ప్రదేశం గుత్తి కోటకు అని కితాబిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ గుత్తి ప్రాంత చరిత్ర, కోట ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అతిధులను ఘనంగా సన్మానించి గుర్తుగా ఫిరంగి నమూనా బహుమతి గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంరక్షణ సమితి సభ్యులు, మునిసిపల్ సిబ్బంది, కేంద్ర పురావస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్య దర్శనం ... కనులకు భాగ్యం

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):**
ఐదు రోజులుగా జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. శుక్రవారం మండపంలోని అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ప్రత్యేక శోభతో విరాజిల్లారు. అమ్మవారిని శోభాయానంగా కొలువు దీర్చారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా రిజిస్టర్ భార్గవ్ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడం శుభ పరిణామమని తెలియజేశారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా





అదృష్టమని తెలిపారు. అనంతరం పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. బ్యాంకు కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా సంస్కృతిని ఆధ్యాత్మికతని పరిరక్షణలో భాగంగా ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు సరళంగా వేగంగా





అందిస్తున్న అర్బన్ బ్యాంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కళా లహరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ హరి ప్రసాద్ శిష్య బృందం నృత్య ప్రదర్శన చేశారన్నారు. నృత్య ప్రదర్శనను తమనెంతో ఆకట్టుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్ వడ్డేమని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు

# ఖండించిన వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

## క్లాక్ టవర్ వద్ద బాలకృష్ణ దిష్టిబొమ్మ దగ్ధం -మీ ఇంట్లో కాల్పులు జరిగితే వైయస్సార్ కాపాడలేదా

## నువ్వు ఎవరివల్ల ఎమ్మెల్యే అయ్యావో గుర్తు పెట్టుకో - మతిస్థిమితం లేకనే మాట్లాడుతున్నావ్

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
అసెంబ్లీ వేదికగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ పై వైయస్సార్ విద్యార్థి విభాగం, విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని క్లాక్ టవర్ వద్ద బాలకృష్ణ దిష్టిబొమ్మతో నిరసన కార్యక్రమం చేపట్టారు. బాలకృష్ణ డౌన్ డౌన్ అంటూశవయాత్ర చేశారు. ఖబర్దార్ ఖబర్దార్ బాలకృష్ణ అంటూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ పచ్చి తాగుబోతుగా బాలకృష్ణ అసెంబ్లీలోకి వచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ స్పీకర్ ముందు తమ రెండు చేతులను జేబులో ఉంచి తలపై కళ్లద్దాలు పెట్టి మాట్లాడుతున్నారు అంటే ఆయనకు గర్వం ఏ స్థాయిలో ఉందనేది అర్థమవుతుందన్నారు. స్పీకర్ వీటిపై స్పందించకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూపురం ప్రజలు మూడుసార్లు బాలకృష్ణను ఎలా గెలిపించారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమా అని జైలు పాలు కాకుండా నువ్వు ఎమ్మెల్యే అయ్యావనేది మరిచిపోయావా అని గుర్తు చేశారు. మీ సినిమా కోసం పేర్ని నానీని అడిగిన మాట వాస్తవం కాదా మీకు జగన్ మోహన్ రెడ్డి విలువ ఇచ్చింది నిజం కాదా అని నిలదీశారు. జగన్ మోహన్ రెడ్డి పై అసెంబ్లీ సాక్షిగా దుర్భాష లాడటం యావత్ ఆంధ్రప్రదేశ్ కి సిగ్గుచేటు..పార్టీలపై విద్వేషాలు ఉన్నంత మాత్రాన తన స్థాయి మరిచి బాలకృష్ణ హుందాగా వ్యవహరించకుండా ఇలా చౌకబారు





వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. శాసనసభసమావేశంలో ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలి కానీ సభలో లేని వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం తగదన్నారు. ఇప్పటికైనా బాలకృష్ణ తన తప్పు తెలుసుకొని తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెబితే మంచిది. అదేవిధంగా సమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన భాషను కూడా శాసనసభలో స్పీకర్ రికార్డుల నుండి తొలగించాలని, రాజకీయాలలో విమర్శలు అనేవి హుందాగా ఉండాలి కానీ ఇలా అసభ్యకరంగా ఉండకూడదని బాలకృష్ణ పై మండిపడ్డరు. వెంటనే బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.

**గతం మరిచావ బాలకృష్ణ?**
బాలకృష్ణ గుర్తు ఉందా గతంలో మీ ఇంట్లో కాల్పులు జరిగితే ఎటువంటి కేసులు లేకుండా నిన్ను రక్షించింది ఎవరో తెలుసా దివంగత నేత వైయస్ఆర్ రాజశేఖర్ రెడ్డే. కాని ఈ విషయాన్ని వైయస్ఆర్ రాజకీయాల్లో ఎక్కడా వాడుకోలేదని టీడీపీ నాయకులు



గుర్తుపెట్టుకోవాలన్నారు.
2014 నుంచి 2019 వరకు బసవతారక హాస్పిటల్ కి సంబంధించిన ఆరోగ్యశ్రీ బిల్లులు నిలిచిపోతే, బసవతారక హాస్పిటల్ కి రావాల్సిన ఆరోగ్యశ్రీ బిల్లులని ఇచ్చిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. అలాగే నీ అఖండ మూవీకి కావాల్సిన షోల గురించి మంత్రులకి మీరు అడిగితే బాలకృష్ణకి ఏం కావాలో చేయండి అని చెప్పిన గొప్ప మనసున్న వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని ఇవన్నీ కూడా బాలకృష్ణ గుర్తు పెట్టుకొని ప్రవర్తిస్తే చాలా మంచిదని నీకు కొంచమైనా సంస్కారం ఉంటే వైయస్ జగన్ మోహన్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని బాలకృష్ణ పై మండిపడ్డ విద్యార్థి యువజన విభాగం నాయకులుఈ కార్యక్రమలో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నితిన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, విద్యార్థి యువజన విభాగం నాయకులు తిప్పలూరి సుధీర్, మాధవ రెడ్డి, లోకేష్ శెట్టి, హేమంత్ యాదవ్, వడ్డే ప్రవీణ్, బోయ రమేష్, రవి, తేజ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని

# జిల్లా పోలీస్ అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.ఆదేశాలు.

**నంద్యాల జిల్లా క్రైమ్ సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరిక ఉన్న నేపద్యంలో నంద్యాల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అప్రమత్తతో వ్యవహరించాలని అధికారులను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు గతంలో పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న డయల్ 100 నంబర్ కు బదులు హెల్ప్ లైన్ నెంబర్ డయల్ 112 నంబర్ గా ప్రభుత్వం మార్చడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఏదైనా ఆపద సమయంలో మరియు పోలీస్ రక్షణ వారి సేవల కొరకు డయల్ 112 హెల్ప్ లైన్ నెంబర్ సద్వినియోగం చేసుకోవాలి.జిల్లాలో విస్తృతంగా వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలకు, పోలీస్ అధికారులకు ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. భారీ వర్షం లేదా ఈదురుగాను సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద



నిలబడవద్దు.వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలుచున్న ప్రదేశాలలో , రోడ్డు పక్కన కాలువలో నీరు పైకి ప్రవహించే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తలతో వ్యవహరించాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసే సమాచారం అందించాలి లేదా సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోని గ్రామాలు, పట్టణ శివార్లలో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోవడం, దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరిగే అవకాశం ఉందని , తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించాలని,జాగ్రత్తలు తీసుకోవాలని, నది తీరా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా ఎదైనా సమస్యలుంటే వెంటనే డయల్ 112 కి సమాచారం అందించాలని వర్షాకాలంలో ప్రజల భద్రతకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ సునిల్ షెరాన్ తెలియజేశారు.

# నందిగామలో నవరాత్రి శోభ

## - మహాలక్ష్మీ అలంకారంతో దుర్గమ్మకు వైభవ పూజలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. రజక బజారులో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహానికి ఐదవ రోజు మహాలక్ష్మీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.10 లక్షల వ్యయంతో విగ్రహాన్ని భవ్యంగా అలంకరించారు. అనింద్య ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలతో నిత్యపూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. శుక్రవారం పీటలమీద గంజినబోయిన శ్రీహరి దంపతులు కూర్చున్నారు.



ఈ కార్యక్రమంలో తానూరి రమేష్, తమ్మవరపు వర్మ, తానూరి చందు, తానూరి రోహిత్, తానూరి పవన్ కుమార్, తానూరి కార్తిక్, తానూరి వంశీ, చిక్కుళ్ళ గణేష్, బోనగిరి శ్రీకాంత్, తమ్మవరపు హరీష్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా రక్తదాన శిబిరం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, దాతలు అధికంగా పాల్గొనాలని వారు కోరుతున్నారు.

# జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం - విజయవాడలో వైభవంగా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయం విజయవాడలోని విద్యాధరపురం, ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా సెప్టెంబర్ 27వ తేదీ శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు ఘనంగా ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిర్వహించబడు తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:
జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు,జనసేన పార్టీ %ూాజ% చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల



మనోహర్,జనసేన పార్టీ శాసనసభ సభ్యులు, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొననున్నారు.
కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అనుబంధ విభాగాల కార్యకర్తలు, వాలంటీర్లు, సోషల్ మీడియా టీమ్స్ పెద్ద ఎత్తున పాల్గొననున్నారని సమాచారం. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, "ఈ కార్యాలయం జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత బలపర్చడమే కాక, ప్రజలకు మరింత చేరువ కావడానికి వేదికవుతుందని" తెలిపారు.

# నందిగామలో 'రాజధాని అభివృద్ధి విజన్ -2047' కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ**
**సెప్టెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ పరిధిలోని బాబు జగజీవన్ రామ్ హాల్లో సీఆర్డీఏ మరియు పట్టణ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యం లో 'రాజధాని అభివృద్ధి విజన్ ఏ2047' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో ఏర్పాటు చేయబడింది.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే నందిగామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో పలు అభివృద్ధి పథకాలతో పట్టణానికి మరింత వృద్ధి సాధ్యమవుతుందన్నారు.డ్రైనేజ్ సమస్యలు, రహదారుల అభివృద్ధి, శానిటేషన్ సిబ్బంది కొరత వంటి కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో సీఆర్డీఏ అధికారు లు, మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, కూటమి నేతలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్న వీరులపాడు యువకుడు

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు**
**సెప్టెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన మెగా డీఎస్సీ ఉత్సవ కార్యక్రమంలో, ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా, వీరులపాడు గ్రామానికి చెందిన కన్నమాల నవీన్ కుమార్ ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఇది ఆయన శ్రమకు నిదర్శనంగా, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.




# చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

## విగ్రహ ఆవిష్కరణలో బొండా సిద్ధార్థ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
భూమి కోసం, భుక్తి కోసం నిరంకుశ పాలనపైతిరుగుబాటు చేసిన విప్లవ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని ఏలూరు గాంధీనగర్ లోని లాకుల సెంటర్ వద్ద సెప్టెంబర్ 26, 2025 (శుక్రవారం) ఉదయం ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనేత బొండా సిద్ధార్థ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐలమ్మ కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదు, అణచివేయబడిన ప్రజల ఆశాజ్యోతి. ఆమె భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమైంది. ఆమె ధైర్యం, నిర్భయత, ప్రజల కోసం చేసిన త్యాగం నేటి తరానికి మార్గదర్శకం. చాకలి ఐలమ్మ దేశవ్యాప్తంగా అణగారిన వర్గాలకు స్ఫూర్తినిచ్చిన నిప్పుకణిక."అలానే, "ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆమె పోరాటం వ్యక్తిగత ప్రయోజనాల కోసమేగాక, సమాజ హక్కుల కోసమని గుర్తుచేసుకోవాలి. ఐలమ్మ జీవితం, ధైర్యసాహసం, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రజలసమక్షంలో, ఉత్సాహభరితంగా జరిగింది. అనంతరం చిట్యాల ఐలమ్మ జీవిత చరిత్రను, పోరాట పటిమను బొండా సిద్ధార్థ వివరించారు.



# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 26,( రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక 33వ రేషన్ షాప్ పరిధిలో ఉన్న కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన తహసీల్దార్ శేషఫణి , పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాచాని మహేష్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం, పట్టణ పరిధిలో 49,851 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు సోమల గూడూరు బాషా, కౌన్సిలర్ వహీద్, వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, జిలాని బాషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో దుర్గానవరాత్రుల సందర్భంగా పూజల్లో పాల్గొన్న డా. జగన్మోహన్ రావు

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
శరన్నవరాత్రుల సందర్భంగా కంచికచర్ల పట్టణం దుర్గా మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు వేమా సురేష్ బాబు వసంత కాలనీలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆయన పార్టీ నాయకులతో కలిసి హాజరై, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానికులు విశేషంగా హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.



# శాసనసభ సమావేశాల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చొరవ

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావే శాల్లో స్పీకర్ ఆదేశానుసారం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తమ నియోజకవర్గానికి సంబంధించి నాలుగు కీలక సమస్యలపై స్పీకర్ కు పిటిషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:1. జగ్గయ్యపేట – కోదాడ రహదారి విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడా లంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



2. జగ్గయ్యపేట నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన అత్యవసరమని, ఇది స్థానిక విద్యార్థులకి ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడంలో కీలకమవుతుందన్నారు.
3. పోలంపల్లి ప్రాజెక్టు నిన్నో మర్నో రోజుల్లో పూర్తవ్వాల్సిన పని కాగా, వాయిదా పడుతూ వస్తోందని, ప్రజలకు ఉపయోగపడేలా దాన్ని తక్షణం పూర్తి చేయాలన్నది ఆయన డిమాండ్.
4. ఈనామ సమస్య ఎన్నాళ్లుగానో పరిష్కారం కాకుండా ఉండటంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, దీనికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లో గోల్ కీపర్ గా ఎంపిక



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 26, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరులోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బోయ ఉమామహేశ్వరి, ఎమ్మిగనూరులో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫుట్బాల్ పోటీలో పాల్గొని, 230 మంది క్రీడాకారుల మధ్య తన ప్రతిభతో ఐదు గోల్స్ సేవ్ చేసి గోల్ కీపర్ గా ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మోహన్, హెడ్ మాస్టర్ ఉషాపరిమళలు ఆమెను శుక్రవారం అభినందించి, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రామును కూడా కొనియాడారు. ఈస్ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నందిగామ అంగనవాడి కేంద్రాల్లో పోషకాహార మాస ఉత్సవాలు ఘనంగా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 26: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ మండలంలో పోషకాహార మాసం ఉత్సవాలు అంగనవాడి కేంద్రాల్లో జయప్రదంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు సిడిపిఓ లక్ష్మీ భార్గవి పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సూపర్వైజర్లు వెంకట్రావమ్మ, కరుణకుమారి, తారా నేతృత్వంలో అంగనవాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాల పోషక విలువలపై అవగాహన కల్పించారు. వెయ్యి రోజుల కార్యక్రమం భాగంగా, గర్భధారణ కాలం నుండి పిల్లలు రెండు సంవత్సరాల వయస్సు దాకా తగిన పోషకాహారాన్ని అందించాల్సిన అవసరం గురించి వివరించారు. ప్రభుత్వంచే అందజేస్తున్న పోషకాహార కిట్ల వివరాలు, వాటి ఉపయోగాలు, తల్లులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా ఆయా గ్రామాల్లో పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో అంగనవాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ నాయకులు, తల్లులు చురుకుగాపాల్గొన్నారు.




# నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని, సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జరుగుతున్న సేవా పక్షోత్సవాల లో భాగంగా, మెడికల్ క్యాంప్

**పామిడి సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా పామిడి మండలంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించారు డాక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.
ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు కలిసి అక్కడికి వచ్చినటువంటి మహిళలకు,బాలికలకు రాబోవు వ్యాధుల గురించి మరియు పరిశుభ్రత పరిష్కారానికి సంబంధించిన సమాచారం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. మహిళలందరికీ పరీక్షల నిర్వహించి వారి వ్యాధికి తగిన మందులు సరఫరా చేయడం కూడా జరిగింది. అంతేకాకుండా రక్తహీనత గురించి రక్తపోటు మరియు క్యాన్సర్ వంటి వ్యాధులు గురించి కూడా ముందు జాగ్రత్తగా తగు జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలి అని కూడా అందరికీ సూచించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సమయానికి టీకాలు వేసుకోవడం వల్ల పుట్టబోవు పిల్లలకు,జన్మించిన పిల్లలకు కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ, సరైన పోషకాహారలోపాన్ని గుర్తించి పిల్లలలో ఎదుగుదల సరైన రీతిలో ఉంటుందని వారికి అవగాహన కల్పించడం కూడా జరిగింది. ఈ అవగాహన సదస్సులో అక్కడకు విచ్చేసినటువంటి మహిళలకు ఉన్నటువంటి సందేహాలను కూడా డాక్టర్ సమక్షంలో సందేహాలను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి మండల అధ్యక్షుడు అంజి నాయక్ మహిళ నాయకురాలు పూజారి లక్ష్మీదేవి ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# సంగారెడ్డి జిల్లాలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
**సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో**
తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి కోసం అయిలమ్మ చేసిన పోరాటాన్ని మదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కొనియాడారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అయిలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. అయిలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ కూడా పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ లో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు**
నారాయణఖేడ్ లో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సేవా సమితి సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మనూర్ మండలం దవ్వూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరేష్, ఐలమ్మ సంఘం నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి,




తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రభుత్వం ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. సంగారెడ్డి జిల్లా వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడినభారత వీరనారి చిట్యాల ఐలమ్మ నేడు తెలంగాణ విరవనితా చాకలి ఐలమ్మ గారి జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి లో కలెక్టర్ కార్యాలయం దగ్గర లో గల ఐలమ్మ విగ్రహం కు పులా మాల లివేసి నివాళులు అర్పించారు భూమి కోసం, భుక్తి కోసం, వేట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాట్టిన మహిళలకు స్ఫూర్తిగా నిలిచినా పోరాట యోధురాలు మన చాకలి ఐలమ్మ సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్యఅన్నారు. ఈ కార్యక్రమం లో దప్పు మాణిక్యం పాల్గొన్నారు.







# విజయవాడ కనకదుర్గ గుడి బోర్డు సభ్యులుగా తంబళ్లపల్లి రమాదేవి విశిష్ట నియామకం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా సేవలందిస్తున్న నా తల్లి సమానురాలు తంబళ్లపల్లి రమాదేవి విజయవాడలోని శ్రీ కనకదుర్గ దేవస్థాన బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శు భాకాంక్షలుతెలియజేస్తున్నాను. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో, ప్రజల నమ్మకాన్ని సాధించిన ఆమెకు ఈ నియామకం ఒక గుర్తింపుగా నిలిచింది. ఆమె మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు మరింత సేవలందించా లని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. కొట్టే బద్రి రాజా, నందిగామ జనసేన యువత, జనసైనికులు, వీరమహిళలు.



రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# యాత్ర దానం వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన మెదక్ జిల్లా కలెక్టర్



**మెదక్ 26 సెప్టెంబర్ రిపబ్లిక్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన వినూత్న పథకం "యాత్ర దానం ద్వారా సామాజిక సేవలో పాల్గొనాలని స్వచ్ఛంద సంస్థలకు, కార్పొరేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.
శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఆర్టీసీ డిఎం సురేఖ, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి యాత్ర దానం కరపత్రాలను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ బస్సు యాత్ర దానం చేయడానికి వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.వివిధ సంఘాలు, స్వంత్ఛంధ సంస్థలు, వ్యక్తులు, కుటుంబాలు, ఎన్ ఆర్ వోలు, వెబ్ జి, ఓ లు, యూత్ ఆర్గనైజేషన్స్, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు స్పాన్సర్ షిప్ చేసి అనాధలకు వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు, పేదవారికి అన్న దానం, వస్త్ర దానం, విద్యా దానం చేస్తూ తమ ' ఉదారతను చాటుతున్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మా బస్సు ద్వారా " యాత్ర దానం" చేయటానికి ఆర్.టి.సి. సంస్థ వారు ఒక వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకంలో సహాయ సహకారాలు అందించాలన్నారు.ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూపుట్టిన రోజులు, పెళ్ళి రోజులు, ఇతర శుభకార్యాలు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఆర్ టిసి సంస్థ యాత్ర దానం పథకం సహాయ సహకారాలు అందించిన ద్వారా ఎంతోమంది పేదవారికి పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రాంతాలు, విహార విజ్ఞాన యాత్రలు, ఇతర దర్శనీయ స్థలాలు చూపించే మంచి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు.యాత్ర దానం చేయవలసిన వారు మీరు ఇవాలనుకున్నా యాత్ర వివరాలను తెలియపరుస్తూ సంస్థకు విరాళం అందజేసినట్లైతే సురక్షితమైన బస్సు సదుపాయాన్ని కల్పించటానిక మెదక్ మరియు నర్మాపూర్ డిపో సిబ్బంది అందుబాటులో ఉంటారని యాత్ర దానం చేయవలసిన వారు వారు మెదక్ డిపోలో నర్సాపూర్ 9959226268, 7780 77 5815, 81422-522-82 డిపోల 9491634420, 9701724155 నంబర్లను సంప్రదించవచ్చు. అని వివరించారు.

# వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో మెదక్ జిల్లా సుభిక్షంగా ఉంది

## కలెక్టర్ కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం





మెదక్ రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 26
ఏడుపాయల కనక దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అవసకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడి లోనే ఉందని ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు

# రైతులతో చెరుకు ఫ్యాక్టరీ కమిటీ సభ్యుల ముఖాముఖి కార్యక్రమం

**హాజరైన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్**



**మల్లాపూర్ సెప్టెంబరు 27 (రిపబ్లిక్ న్యూస్ )**
షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కట్టుబడి ఉందని, బ్యాంక్ లకు డబ్బులు చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర, సీడ్, హార్వెస్టింగ్ అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రైతులకు చెరుకు సాగులో ఎదురయ్యే సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. చెరుకు సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని, ఫ్యాక్టరీని విజయవంతంగా ప్రారంభించుకుంటామని అన్నారు. బ్యాంక్ లకు ప్రభుత్వం రూ.176 కోట్లు చెల్లించిందని, 20వేల ఎకరాల్లో చెరుకు పంటను రైతులు సాగు చేస్తారని అన్నారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ ప్రారంభానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, చెరుకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రఘునందన్ రావు,ఇండస్ట్రియల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్ మరియు చెరకు రైతులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర మాత సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణం లోని చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి వారిని స్మరిస్తూ నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ వారు భాష చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధెట్కర్యశాలి అని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు రజక సంఘం పెద్దలు నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చిట్కుల్ గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

## మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు



**సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువు సెప్టెంబర్ 26 ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్)**
పటాన్చెరువు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలో నీలం మధు మాట్లాడుతూ తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ బహుజనుల కోసం బంధుకులు పట్టి.సమానత్వం కోసం పోరాడిన వీరనారి.ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం నీలం మధు ముదిరాజ్.చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ %జఖ్ఎం% చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# ఆల్మయిపేట్ టూ కొన్యాల్ బ్రిడ్జి వద్ద జోగిపేట ఎస్సై పాండు వరద ప్రవాహాన్ని పరిశీలించి ముళ్ళ కంచ వేయడం జరిగింది



**అందోల్ మండలం సెప్టెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామం నుంచి కొన్యాల్ వెళ్లే బ్రిడ్జి సింగూర్ ప్రాజెక్టులోభారీ వర్షాలకు సింగూర్ ప్రాజెక్టు లోకి వరద ప్రభావం ఎక్కువ కావడం తో దిగువకు 10గేట్లు ఎత్తి నీటిని వదలడంతో బ్రిడ్జ్ వద్దకు స్థానిక జోగిపేట ఎస్సై పాండు వారి బృందంతో వచ్చి వరద ప్రభావం ఎక్కువ కావడంతో రాకపోకలు చేయకూడదని ప్రమాద కరంగా ఉన్నటువంటి ప్రాంతాల వద్దకు పోయి ప్రమాదాలు తెచ్చుకోవద్దని మీకు తెలిసిన వాళ్లకు కూడా సమాచారాన్ని చేరవేసి సమాజంలో మీరు ఈడ భాగస్వాములు కావాలని ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను ఉద్దేశించి వివరించి చెప్పడం జరిగింది

# వీరనారి చాకలి ఐలమ్మ చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకం- కలెక్టర్

**జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు**

**జిల్లా కేంద్రంలో వెల్కం బోర్డు ఆవరణలో, కలెక్టరేట్ కార్యాలయంలో**

**ఘనంగా చాకలి ఐలమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా సెప్టెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి 130 వ జయంతి వేడుకలను మెదక్ వెల్కం బోర్డు , కలెక్టరేట్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు.. వివిధ రజక సంఘాల నాయకులతో కలిసి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మహనీయుల జయంతులను ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తుందని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మను స్మరించుకున్నామని గుర్తు చేశారు. నిజాం కు, జమీందారులకు, జాగిర్దారులకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసిందని గుర్తు చేశారు.. బడుగు బలహీన వర్గాల వారి పక్షాన నిలబడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు దానివల్లనే భారత ప్రభుత్వం కొన్ని భూ సంస్కరణలు తెచ్చి భూమి కూడా పంపిణీ చేసిందన్నారు. ఇప్పుడున్న భావితరాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ రజక సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మల్లాపూర్ సెప్టెంబరు 27 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో రేగుంట గ్రామంలో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత అని కొనియాడారు. తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు పిప్పెర రమేష్, కలకోట గంగాధర్, వేములవాడ దేవరాజం, మారాసు స్వామి, నేరేల్ల రఘు, కిసాన్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధావన్ పెల్లి కొత్తపేట్ నైట్ హాల్ట్ బస్లను నడపలేమన్న జగిత్యాల్ ఆర్ టీ సి డిపో మేనేజర్ కల్పన



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణనికి నైట్ హాల్ట్ బస్సును దసరా తర్వాత పునరుద్ధరిస్తామని జగిత్యాల ఆర్ టీ సీ డిఎం కల్పన తెలిపారు గతంలో జగిత్యాల్ కొత్తపేట రాయికల్ ద్వారా బస్సు నైట్ హార్ట్ బస్ ను బంద్ చేసి దాదాపు 20 రోజులు అవుతుంది దీని విషయమై జగిత్యాల డిపో మేనేజర్ కల్పన ను అడగగా కొత్తపేట రూట్లో రాత్రి బస్సు 5 6 మంది ఎక్కుతున్నారని అందుకే బస్ ను క్యాన్సల్ చేశామని ఇక రాత్రిపూట బస్ కావాలంటే దసర తర్వాత రాయికల్ వరకు ఇట్టి బస్సు పునరుద్ధరిస్తామని ఆమె తెలిపారు గతంలో నడిచిన దావనపల్లి బస్సు రాయికల్ జగిత్యాల్ వరకు ఉండెను కాని 40 సంవత్సరాలు నడిచిన బస్సును ఎందుకు బంద్ చేశారని ప్రజలు ప్రశ్నిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా మహిళలు ప్రాయణిస్తున్నారు అందుకే బస్సు రద్దు అయిందని ఆమె తెలిపారు ఇప్పటికే బస్సులు లేక ప్రైవేట్ బస్సులను ఆశ్రయిస్తున్నామని అవి కూడా రూట్లో నిండిపోయాయి ఏమైనా పైనుండి కొత్త బస్సు ప్రవేశపడితే ఆ ప్రతిపాదనలు పంపుతామని ధావన్ పెల్లి బస్సు నడిపే ప్రసక్తి లేదని ఆమె తెగేసి చెప్పారు ఏమైనా బస్సులు కావాలంటే మంత్రులకు ఎమ్మెల్యేలకు బస్సుల కొరకు కొత్తవి తెచ్చేందుకు ప్రయత్నిస్తారు అని ప్రభుత్వానికి ఆ విధమైన ఆలోచనలు వస్తాయని మహిళల సంక్షేమంగా ఉండేందుకు కొత్త బస్సుల్లో నడిపిస్తామని ఈ సందర్భంగా ఆమే తెలిపారు ఇదిలా ఉండగా దావనపల్లి, కొత్తపేట బస్సును నైట్ హాల్ట్ బస్సులు పునరుద్ధరించే విధంగా చూడాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మాజీ మంత్రి జీవన్ రెడ్డిని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

# ఇంటర్మీడియట్ కొరకు తల్లిదండ్రుల అధ్యాపకులు సమావేశం..... ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాలతో



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఈరోజు రాష్ట్రంలోని అన్ని కళాశాలలో ఉదయం 11 గంటలకు తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి మరియు ఉపన్యాసకులు అనీష్, రాజు, రాంబాబు సాయి కృష్ణ, విశ్వ ప్రసాద్ రాజశేఖర్,జ్ఞానేశ్వర్, నాగేశ్వరి లక్ష్మణ్, అరుణ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు ప్రభుత్వం అందించే ఉచిత విద్య మరియు ఇచ్చిన సదుపాయాలు సద్వినియోగం చేసుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలని తెలపడం జరిగింది ప్రభుత్వ కళాశాలలో ప్రతి తరగతిలో సీసీ కెమెరాలు మరియు విద్యార్థులకు ప్రతిరోజూ ముఖ గుర్తింపు ఫ్ ఆర్ స్ హాజరు, ఐఐటి, మెడిసిన్ లో సీట్లు సంపాదించడానికి ఫిజిక్స్ వాలా అనే ఒక సంస్థతో ఉచితంగా విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు చెప్పడం జరుగుతుంది ఇవన్నీ వినియోగించుకోవాలని తెలపడం జరిగింది

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



## రాయికల్ సంఘమిత్ర శివాజీ యూత్ “”తిరుమల దేవస్థాన మూర్తుల తో వేద పండితుల చే శ్రీనివాస కళ్యాణం”” మహా అన్నప్రసాదాము





**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గౌనె కాపు సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లాలో మొట్టమొదటి సారిగా ఉదయం 10 గంటలకి తిరుమల తిరుపతి దేవస్థానం ఉత్సవమూర్తులచే వేద పండితులచే శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతుంది. తర్వాత భక్తులందరికీ మహాన్నప్రసాద వితరణ కార్యక్రమము ఉంటుంది. కావున రాయికల్ పట్టణము మరియు మండల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించి తరించగలరని శివాజీ సంఘమిత్ర యూత్ వారు తెలిపారు

## కుప్పంలో లోక్ కళ్యాణ మేళా ఘనంగా

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 26 :**



రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం, మెప్మా సంయుక్తంగా లోక్ కళ్యాణ మేళా కార్యక్రమం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు.పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు, పలు బ్యాంకుల మేనేజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, వ్యాపార అభివృద్ధి అవకాశాల గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మునిరాజులు హాజరయ్యారు. స్థానిక టిడిపి నాయకులు, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మంజునాథ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, రెస్కో డైరెక్టర్ శివదేవర్, ఏఎంసి మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, వన్నికుల క్షత్రియ కుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ వేణు, నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, డీకేపల్లి యూనిట్ కో ఇన్చార్జి వేలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీధి వ్యాపారుల అభివృద్ధికి, ఆర్థిక అవసరాల నిమిత్తం తక్కువ వడ్డీ రుణాలు మంజూరు చేయాలని, బ్యాంకులు మరింత అండగా నిలవాలని నాయకులు కోరారు.

## కుప్పం పట్టణంలో వెల్కమ్ ఆర్చ్ నిర్మాణానికి భూమి పూజ

**శాంతిపురం, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**



కుప్పం నియోజకవర్గం కుప్పం టౌన్ కు గౌరవపదమైన విధంగా వెల్కమ్ ఆర్చ్ ను గొప్పగా నిర్మాణం మొదలైందిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పట్టణ సుందరీకరణ కార్యక్రమాల్లో భాగంగా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన రహదారి పై వెల్కమ్ ఆర్చ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.కడ పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కడ పిడి వికాస్ మరమ్మత్ పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ఆర్చ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు, పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ డైరెక్టర్ సతీష్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, క్లస్టర్ ఇంచార్జి రోహిత్, క్లస్టర్ కో ఇంచార్జిలు శ్యామ్ సుందర్, తిరుమగళ్, షాది మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, కౌన్సిలర్లు జిమ్ దాము, సోము, సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, నాయకులు ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల పల్లెలో పూలకుంట చెరువు క్రింద ఉన్న వ్యవసాయ భూములకు దారి లేక రైతులుతీవ్ర ఇబ్బందులు

**-శాశ్వతమైన దారి కావాలని రైతులు ఆవేదన-అన్నం పెట్టే రైతులను ఆదుకోండి**




**చౌడేపల్లి మండలం ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్)** సెప్టెంబర్ 26 చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ గాండ్ల పల్లె గ్రామానికి అతి సమీపంలో గల పురాతనమైన పూలకుంట చెరువు క్రింద వ్యవసాయం చేసుకుంటూ వ్యవసాయమే జీవనాధారంగా చాలా కుటుంబాలు జీవిస్తున్నారు కానీ గతంలో పూలకుంట చెరువు క్రింద రైతులు వ్యవసాయం చేసుకోవడానికి దారి ఉండేది కానీ ఆ దారులు అన్ని మూసుకు పోయినాయి గతంలో రైతులు అందరూ కలిసి ఎన్నోసార్లు అర్జీలు రెవెన్యూ అధికారులకు ఇచ్చి మొ ర పెట్టుకున్నారు కానీ ఫలితం లేకుండా పోయింది ఈ విషయంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు రైతులుమాట్లాడుతూ మాకు చెరువు కిందకి పోవడానికి తాత్కాలికమైన దారి కాకుండా శాశ్వతమైన దారి సౌకర్యాన్ని కల్పించి తక్షణమే అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే సిసి రోడ్డు పనులు ప్రారంభించి గ్రామానికి చాలా దగ్గరలో ఉండే పూలకుంట మొ రవ వరకు సి సి (సిమెంటు రోడ్డు)వేయాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ముందు చూపుతో అన్నం పెట్టే రైతుకు భద్రత ప్రాధాన్యత ఇచ్చి శాశ్వతమైన దారిని ఏర్పాటు చేయాలని అధికారులు ను రైతులు వేడుకుంటున్నారు

## శ్రీ సాయిబాబా 107,వ పుణ్యతిథి ఆహ్వాన పత్రికల అందజేత





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ సాయిబాబా 107,వ పుణ్యతిథి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలకు పలువురు ప్రముఖులకు ఆలయ అభివృద్ధి కమిటీ, ఆలయ ఈవో ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ లకు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాతే నర్సయ్య, గడ్డం కిరణ్, నేమూరి భూమయ్య, పెంట అరవింద్, అల్లే సదాశివ, నిమ్మల శ్రీనివాస్, రాచకొండ దేవరాజం, కోటగిరి నాగభూషణం, చిలువేరి విద్యాసాగర్ రావు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి కే.కాంత రెడ్డిలు ఆహ్వాన పత్రికలు ఇచ్చి, ఇట్టి కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- మొదటి విడతలో 51 మంది, కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలింపు**

**- రెండవ విడతలో 32 మందిని తరలింపు**



**చెన్నూర్, సెప్టెంబర్ 26. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** చెన్నూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 51 మంది కంటి చూపుతో బాధపడుతున్న వారిని రేకుర్తి ఆస్పత్రికి పంపగా వారిలో 49 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేపించి, వారిని 24 సెప్టెంబర్ 2025 కరీంనగర్ నుండి ఉచిత బస్ ద్వారా తీసుకు రావడం జరిగింది. కంటి ఆపరేషన్ చేపించుకున్న వారికి తగు జాగ్రత్తలు చెప్పి వారికి పండ్ల పంపిణీ చేసి వారిని వారి స్వస్థతలకు చేర్చారు. 24 సెప్టెంబర్ 2025 బుధవారం రోజున 32 మందిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆపరేషన్ నిమిత్తం తరలించారు. డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున, సాయిరాం ఫంక్షన్ హాల్ వద్ద, ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటులో 134 మంది పేరు నమోదు చేసుకొని బీపీ షుగర్ కంటి పరీక్షలు అనంతరం, మొదటి విడతలో 51 మందిని రెండో విడతలో 32 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించగా అందులో 27 మందికి ఆపరేషన్ విజయవంతం చేసుకుని తిరిగి 26 సెప్టెంబర్ 2025 ఈరోజు రిసీవింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న, వారికి తగు జాగ్రత్తలు చెప్పి పండ్ల పంపిణీ చేసి వారి ఇండ్లకు పంపించాం. అని చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ మోధుంపురం వెంకటేశ్వర్లు, చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సౌడం శ్రీనివాస్, కోశాధికారి నిమ్మల సాగర్, వైస్ ప్రెసిడెంట్ లయన్ బెల్లంపల్లి నాగరాజు గౌడ్, డైరెక్టర్ లయన్ కప్ప ప్రతాప్ సింగ్, తదితరులు పాలుగోన్నారు.

## తిమ్మసముద్రం కాలనీ లో ఎట్టకేలకు డ్రైనేజి సమస్య కు పరిష్కారం

**-వెంకటరమణ రామకుప్పం తెదేపా అధ్యక్షులు**





**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్26** రామకుప్పం గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం కాలనీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం కాలంలో పలు సార్లు విన్నవించినా పరిష్కారం రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జననాయకుడు కార్యక్రమంలో సమస్యను అర్జీగా సమర్పించగా MLC వర్యులు కంచర్ల శ్రీకాంత్ రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,వెంకటరమణ గారు అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గత 4 రోజుల నుంచి పనులు ప్రారంభించి పనులు ఎలా ముందుకు సాగుతున్నాయో అకస్మాత్తుగా తనికి చేశారు, అలాగే పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు కూడా తొందర్లో ఎస్టిమేషన్ వేయించి నిధులు మంజూరు కోసం కృషి చేస్తాం అని చెప్పారుస్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ రవి , కో –క్లస్టర్ ఇంచార్జ నవీన్ , రామకుప్పం పంచాయతీ అధ్యక్షులు విజయ్ కుమార్ , రామకుప్పం ఐటీడీపీ అధ్యక్షులు గణేష్ , జనసేన నాయకులు సురేష్ , బీజేపీ నాయకులు అంజప్ప మరియు స్థానిక నేతలు అశోక్ , కృష్ణ, అరుణ్,గంగాధరం , తదితరులు పాల్గొన్నారు

## కుప్పంలో గంజాయి మాఫియా

**కుప్పం,నుండి,కృష్ణగిరి కి తరలిస్తున్న 100 కిలోల గంజాయి స్వాధీనం**

**- శాంతిపురం మండలము కు చెందిన ఇద్దరు అరెస్ట్,**

**తమిళనాడుకు చెందిన ఒకరు అరెస్టులిపట్టబడ్డ తమిళనాడు పోలీసులు**



**కృష్ణగిరి, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 26** :ఆంధ్రప్రదేశ్లోని కుప్పం ప్రాంతం నుండి కృష్ణగిరి మార్గంగా మదురై సహా తమిళనాడులోని పలు జిల్లాలకు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో కృష్ణగిరి మద్యనిషేధ విభాగ పోలీసులు శనివారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.కృష్ణగిరి–కుప్పం రహదారిలోని చిన్నేపల్లి వద్ద రహస్య సమాచారం ఆధారంగా వాహనాలను ఆపి తనిఖీ చేసిన పోలీసులు, ఆంధ్రా రిజిస్ట్రేషన్ కలిగిన టాటా సుమో వాహనంలో 100 కిలోల గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు.ఈ సందర్భంగా మదురై జిల్లా అయ్యంపట్టు గ్రామానికి చెందిన వెల్లపాండీ, చిత్తూరు జిల్లాకు కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లి గ్రామం కు చెందిన ,వేణుగోపాల్, మరియు కడపల్లి చెందిన హరికృష్ణలను అరెస్ట్ చేశారు. గంజాయి రవాణా కోసం వాడిన టాటా సుమో వాహనం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నట్టు మద్యనిషేధ విభాగ పోలీసులు తెలిపారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం రోజున దుర్గా మాత అమ్మవారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్ కార్యవర్గంతో కలిసి పట్టు వస్త్రాలు, కట్నకానుకలు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విశ్వనాధుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మదనపల్లి భూమయ్య, కోశాధికారి ఎదులాపురం లక్ష్మీనారాయణ, సలహాదారు శ్రీ గద్దె చంద్రశేఖర్, సంఘ సభ్యులు శ్రీమంతుల సత్యం, బెజ్జారపు కళ్యాణ చార్యులు పాల్గొన్నారు

## బోర్నపెల్లి లో బోనాల జాతర





**రాయికల్ రూరల్ సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో భవానీ సేవాసమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా దేవి మంటపంలో శుక్రవారం బోనాల జాతర వైభవంగా నిర్వహించారు.ప్రత్యేకపూజలు అభిషేకాలు అర్చనలు గ్రామ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వేదమంత్రాల మధ్య ఘనంగా జరిపారు.ఈకార్యక్రమాల్లో గ్రామప్రజలు ప్రముఖులు క్యాస కోటేశ్వర్ భవానీ దీక్ష స్వాములు గుగ్గిళ్ళ రాకేశ్, సాయి చరణ్ శశికాంత్,విఘ్నేశ్ మహేశ్ రమేష్ మహిళలు భక్తులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీలు



**రాయికల్ రూరల్ సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ ప్రణుతి జూనియర్ కాలేజీ లో నెహ్రూ యువకేంద్ర %డ%అనుపథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో విద్యార్థులకు ఏక్ పెడ్ మాకే నామ్ లో భాగముగా వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. కళాశాల లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజారెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ బండెల తిరుపతి, అనుపత యూత్ ప్రతినిధులు మోతె అంజయ్య, కట్కం మధు సూదాన్, తోగిటి రాజేశం, కాలేజీ ఉపన్యసకులు , విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రకృతిని పూజించే బతుకమ్మ గొప్ప పండుగ

**: నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడిగా గడిపారు. సబ్ కలెక్టర్ తో కలిసి అందరూ బతుకమ్మలు ఆడారు.

## జిసి పాలెంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలోని అతి పురాతన దైవ క్షేత్రం ఓంకార క్షేత్రంలో ఉత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. అలాగే జిసి పాలెం గ్రామంలోనీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ మహా లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. భక్తులతో పాటు గ్రామ సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఉపసర్పంచ్ కంచర్ల చిన్న లింగారెడ్డి దంపతులు పూజల్లో పాల్గొని అమ్మవారికి చీరే గాజులు ఒడిబియ్యం సమర్పించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## శరన్నవరాత్రుల్లో ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు.

### -విశ్వశాంతి కొరకు మహా చండీయాగం.




**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా చెవిటి ఐదవ రోజు శ్రీమతి కసిట్టి వెంకటసుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణ మండపంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 5 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా కళ్యాణ మండపం అధ్యక్షులు కసెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విశ్వశాంతి కొరకు 25 జంటలతో మహా చండీయాగాన్ని ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కసెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ వానలు బాగా కురవాలనీ,రైతులు సుభిక్షంగా ఉండాలనీ, దేశ రక్షణ కోసం దేశ ప్రజలు కూడా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలనే సంకల్పంతో చండీయాగం నిర్వహించినట్లు తెలిపారు. ఈ చంటిగానికి ముఖ్య అతిథులుగా 12 వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త గెలివి రామకృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్ కుమార్, కోశాధికారి దుద్దేల సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు లగిసెట్టి నవీన్, బొగ్గరపు వంశీకృష్ణ, మలిపెద్ది శ్రీకాంత్, కొప్పర్ల శీను, అడ్డగాళ్ళ చంద్రశేఖర్, ఋషి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నటించిన ఓ జి సూపర్ డూపర్ హిట్

### అభిమానులు కేక్ కటింగ్ చేసి సంబరాలు



**గుత్తి సెప్టెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి చిత్రం సూపర్ డూపర్ హిట్ పవన్ కళ్యాణ్ కెరియర్ లోనే ఇండస్ట్రీ హిట్ ఆయన శుభ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో మెగా ఫ్యామిలీ అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కేపీస్ థియేటర్ వద్ద కేక్ కటింగ్ చేసి బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అఖిల భారత చిరంజీవి యువత అనంతపురం జిల్లా అధ్యక్షుడు పాటిల్ సురేష్ వెంకటరాముడు చిన్న వెంకటేష్ సత్య అశ్వ నాగప్ప రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య మిద ఓబులేష్ ఎస్ గోవిందు ఎస్ నాగరాజు.డి నాగరాజు పెద్ద సుబ్బరాయుడు కోటేష్ ఇంద్ర జగన్నాథం చిరంజీవి రత్నం రాజు వెంకటేష్ కృష్ణమూర్తి వంశీ హరికృష్ణ షేక్షావలి మరియు చాలా మంది అభిమానులు పాల్గొన్నారు

## గుత్తి నూతన సిఐ మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**గుత్తి సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి నూతన సీఐ ని మర్యాదపూర్వకము గా కలిసి న తెలుగుదేశం సీనియర్ నాయకులు సీఐ యం రామారావు కి శాలువాలు కప్పి పూలమాలలు వేసి కంగ్రాట్యులేషన్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకట రాముడు బాచుపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు ధర్మాపురం స్టోర్ డీలర్ సురేంద్ర చౌదరి సీతారాముడు ధర్మాపురం ఫీల్డ్ అసిస్టెంట్ పెద్ద రాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంగారెడ్డి కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల సహాయార్థం కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే ఈ నెంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపడతారని ఆమె పేర్కొన్నారు.




## కె.యం.సి మైక్రోబయాలజీ హెచ్ఐవి టెస్టింగ్ లాబరేటరీ.కి ప్రతిష్టాత్మక ఎన్.ఏ.బి.ఎల్ గుర్తింపు




**కర్నూలు ప్రతినిధి**
**(రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 26)**
కర్నూల్ మెడికల్ కాలేజీ లోని మైక్రోబయాలజీ విభాగము యందలి ఎస్.ఆర్.ఎల్ ల్యాబ్ లో నిర్వహించే హెచ్.ఐ.వి పరీక్ష కు దేశవ్యాప్త ప్రతిష్టాత్మక ఎన్.ఏ.బి.ఎల్ అక్రిడిటేషన్ లభించడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ హర్షం వ్యక్తం చేస్తూ మైక్రో బయాలజీ విభాగానికి అభినందనలు తెలిపారు. ఎన్.ఏ.బి.ఎల్ గుర్తింపు వచ్చిన సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ని మైక్రోబయాలజీ విభాగాధిపతి, సిబ్బంది కలిసిన సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మైక్రో బయాలజీ భాగంలోని హెచ్.ఐ.వి పరీక్షకు ఎన్ఏబిఎల్ నూతన గైడ్ లైన్ ప్రకారం గుర్తింపు లభించడం అంటే అత్యంత ఖచ్చితత్వంతో పరీక్షలు నిర్వహించే వారికే ఈ గుర్తింపు లభిస్తుందని అలాంటి గుర్తింపు కర్నూల్ మెడికల్ కాలేజీకి రావడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా మైక్రో బయాలజీ విభాగాధిపతి %d% వైస్ ప్రిన్సిపల్ డా. రేణుకా దేవి, సిబ్బందికి ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. మైక్రో బయాలజీ బాగాధిపతి మాట్లాడుతూ ఎన్.ఏ.బి.ఎల్ అక్రిడేషన్ ఐ ఎస్ ఓ 15189:2022 గుర్తింపు రావడం అంటే విభాగం పని తీరుకు నిదర్శనం అని ప్రతి పరీక్షను నూరు శాతం నిర్దేశించిన ప్రమాణాలు ప్రకారం ఎస్.ఆర్.ఎల్ ల్యాబ్ పని చేస్తుంది అని తెలిపారు. ప్రిన్సిపల్ గారు సహకారంతో సూపర్ స్పెషాలిటీ డి.యం వైరాలజీ సీట్ల కోసం ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు.

## మాజీ డిజిపి మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ డిజిపి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావు నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు గల ఆర్ అండ్ బి అతిథి గృహానకు విచ్చేసిన సందర్భంగా ఆయనను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ శుక్రవారం పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు పురోగతి సాధించాలి

### అంగన్వాడి సెంటర్లో ఆహార పంపిణీ సక్రమంగా జరగాలి - యుక్త వయసు గర్భవతులను బాగా తగ్గించాలి

### బాల్య వివాహాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**శ్రీ సత్యసాయి (పుట్టపర్తి), సెప్టెంబరు 26,(రిపబ్లిక్ న్యూస్):**
అంగన్వాడి కేంద్రాలలో జరిగే అన్ని పురోగతిని చూపి జిల్లాను ముందంజలో ఉండేలా ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళా భివృద్ధి సంక్షేమ శాఖ ప్రగతిని కలెక్టర్ కు వివరించారు. సీడీపీఓలు, అనుబంధ విభాగాల సిబ్బంది హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఉన్న అన్ని అంశాల పురోగతిలో ముందుండాలని, ప్రగతిని చూపాలని అన్నారు. బాధ్యతగా పనిచేయాలని కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సిడిపిఒ లకు సూపర్వైజర్లకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చు పిల్లలకు చదువు చెప్పి సమయానికి ఆహారం పంపిణీ చేయాలని అన్నారు. పౌష్టిక ఆహారం సరఫరాలో ఏవైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సరి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలపై సిడిపిఒలు



సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో నీటి వసతిని కల్పించాలని,అంగన్వాడి కేంద్రాలను తరచూ సందర్శించి పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉద్యాన మొక్కలను నాటి పెంచాలని పిల్లలకు మంచి కూరగాయల కూరలను పంపిణీ చేయాలని పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు. తప్పక హాజరును పర్యవేక్షించాలని, ఎక్కువ



శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెల కరెక్ట్ సమయానికి అంగన్వాడి సెంటర్లో ఆహారం పంపిణీ జరగాలని, ప్రతి సెంటర్ నందు ఆకుకూరలను, కూరగాయలను పెంచేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు అంతేకాకుండా ప్రతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలుతల్లిదండ్రులకు పిల్లలకు న్యూట్రిషన్ ఆహారం యొక్క ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. అంతేకాకుండా బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యుక్త వయసు గర్భవతులను బాగా తగ్గించాలని తెలియజేశారు. ప్రతినెల మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ పైన సమీక్ష సమావేశం , సమీక్షించడం జరుగుతుందని తెలియజేశారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను సాధించాలి

### ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధి హామీ మరియు ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ఇచ్చిన సూచనల ప్రకారం జిల్లా యావరేజ్ వేజ్ రేట్ తగ్గకుండా చూసుకోవాలని డ్వామా అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో పనులను సమయానికి పూర్తి చేసి, లక్ష్యాలను సాధించడమే కాకుండా అధిగమించేలా కృషి చేయాలని సూచించారు. లేబర్ బడ్జెట్ అమలు విషయంలో చాగలమర్రి, బేతంచర్ల, బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, కోవెలకుంట్ల మండలాల్లో తక్కువ పురోగతి ఉన్నందున, సంబంధిత అధికారులు తక్షణమే




లోపాలను సరిదిద్దుకొని ప్రగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. గడువేముల, గోస్పాడు మండలాల్లో మంచి పురోగతి సాధించారని, సంబంధిత సిబ్బందిని ఆమె అభినందించారు. యావరేజ్ వేజ్ రేట్ విషయంలో కొత్తపల్లి, ఆళ్లగడ్డ, బేతంచర్ల మండలాలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని.... జిల్లా సగటు వేతన రేటు రూ.250/- కంటే తగ్గకుండా ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. క్యాటిల్ షెడ్ల నిర్మాణంలో సిరివెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలు తక్కువ పురోగతి సాధించాయని, వెంటనే పనులు వేగవంతం చేయాలని సూచించారు. వ్యక్తిగత సోక్ పిట్స్ విషయంలో ఉయ్యాలవాడ, కొత్తపల్లి, కోవెలకుంట్ల, బేతంచర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాల విషయంలో కూడా వేగం పెంచి పెండింగ్ లో వున్న 5300 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 23,500 వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యానికి గాను 15,400 పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి.యం జన్మన్ కింద మంజూరైన 560 గృహాలలో ఇప్పటివరకు 268 ఇళ్లు పూర్తి చేశారని నిర్మాణాలను వేగవంతం చేసి ప్రతి లబ్ధిదారుకు ఇళ్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఫీల్డ్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పిఎం సూర్య ఘర్ లక్ష్యాన్ని అధిగమించాలి

### బ్యాంకర్ల సహకారంతో లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయించండి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 26,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సమగ్రంగా అమలు చేసి, నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయడమే కాకుండా దానిని అధిగమించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ పథకం అమలు ప్రగతిని సమీక్షించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా లబ్ధిదారులకు సౌర విద్యుత్ ప్రయోజనాలు అందించేందుకు పూర్తి స్థాయి అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని విద్యుత్ శాఖ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి అర్హుడిని పథకంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆర్థిక చేయూత అవసరమైన లబ్ధిదారులకు బ్యాంకర్ల




సహకారంతో తక్షణమే ఋణాలు మంజూరు చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్యాంకులు సకాలంలో స్పందించి ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని సూచించారు. జిల్లాలోని కోవెలకుంట్ల, సంజామల, బనగానపల్లె, జలదుర్గం, ప్యాపిలి మండలాల్లో నిర్దేశిత లక్ష్యంతో పోలిస్తే తక్కువ పురోగతి సాధించారని, వెంటనే వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న వారం రోజుల్లోగా 2 వేల లక్ష్యం పూర్తి చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని ఆమె సూచించారు. అలాగే, గ్రామాల్లో జరిగే గ్రామ సభల సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి, ప్రజలకు పిఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ చేరేలా, ఈ పథకం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ఆదా సాధ్యమవుతుందని ప్రజల్లో విశ్వాసం కల్పించాలన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మానవత్వం చాటిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని (%G% ం 3 భవనం లో 72 రూములు) స్వాధీనం చేయాలని జి హెచ్ ఎం సి కమీషనర్ కు హెల్త్ సెక్రటరి అదేశం.ఆనందం తో మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కృతజ్ఞతలు తెలిపిన నిలోఫర్ అసుపత్రి రోగుల సహాయకులు.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ లోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతం పై వైద్య శాఖ ఉన్నతాధికారులతో వరసగా సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ కి అనుబంద కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓ పి, ఐ పి, రోగుల కు అందిస్తున్న సేవలు, ఎక్విప్మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పన పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న దీనగాథ పై మంత్రి దామోదర్ రాజనర్సింహా చలించిపోయారు. మానవత్వం తో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు. అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితి పై ఆరాతీసారు, నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జి హెచ్ ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న సమాచారం ను మంత్రి తెలుసుకున్నారు. అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణంగా గత పదేళ్ళు గా ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారు

# ప్రభుత్వ కళాశాలలో ఉన్నత విద్యా భోదన.



**మెట్టుపల్లి, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్).**
ప్రైవేటు కళాశాలల్లో కన్న మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ దేవరాం తెలిపారు. శుక్రవారంనాడుప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో 2024-25 సంవత్సరంకుగానూ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఇదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలో పాఠాలు భోదిస్తున్న లెక్చరర్లు ఎంతో ప్రావీణ్యత పొందిన వారంటూ, వారి వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఉత్తీర్ణత శాతం పొందిన కాలేజీ ఏదైనా ఉందీ అని అంటే, మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అని గర్వంగా చెప్పొచ్చన్నారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కాలేజీలో సైతం ఉత్తీర్ణత శాతం వెనుకబడిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉత్తీర్ణత శాతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో ముందుంచడానికి ప్రయత్నిస్తామన్నారు.ఇక, విద్యార్థులు గంజాయి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత, తమతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతైనా అవసరమని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గదేవి సన్నిదిలో ఎమ్మెల్యే సంజయ్ పూజలు



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని భర్తీపురు గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి సన్నిధిలో జిల్లా కోరుట్ల నియోజకవర్గం శాసనసభ సభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రొట్టె కిషన్ శర్మ మంత్ర చరణ మధ్య ఎమ్మెల్యే కు ప్రత్యేక హారతులు ఇచ్చి తీర్థప్రద విస్తరణ చేశారు. అనంతరం శరన్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం సాగర్,ఉలేంగ సాయికుమార్,ముత్యాల మల్లెష్,కర్క సుమన్,భీంకర్ ఆశీశ్,ద్దయ్యవార్ కిషన్,తిర్మణి రఘు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి పల్లకిసేవ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్, యామాపుర్, వేములకుర్తి, వర్షకోండ,ఇబ్రహింపట్నం గ్రామాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా విజయదశమి కి ముందు వెంకటేశ్వర స్వామి పల్లకి( శావ)సేవ గ్రామాల్లో కొనసాగుతుంది. శుక్రవారం ఆయా గ్రామాలకు చెందిన దేవాలయ కమిటీ సభ్యులు స్వామివారిని ప్రత్యేక పల్లకీలో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య స్వామివారిని అశ్వం పైన మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి వరకు వేడుకలు జరగన్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాసరావుని సన్మానించిన మంత్రి అట్లూరి లక్ష్మణ్



**మెట్టుపల్లి,సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల మెట్టుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా వేల్ముల శ్రీనివాసరావు గారు నియామకమైన సందర్భంగా ఆయనను రాష్ట్ర మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానం చేశారు మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ రావు జువ్వాడి నర్సింగారావు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యేకి క్యాంపు కార్యాలయంలోనారాయణఖేడ్,కంగ్టి,నిజాంపేట్, నగల్ గిద్ద,మనూర్,కల్హేర్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి%ఉ% షాది ముబారక్ చెక్కులు మొత్తం106 మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 226 చెక్కుల మొత్తం రూపాయలు 6743000 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరలే కాకుండా ఏకంగా 8 సంవత్సరాల చెక్కును శంకరంపేట్ మండలానికి చెందిన ఇసుకపాయల్ తండా లో ఒక పేద మహిళ కుటుంబం వారి యొక్క కుమార్తె వివాహం చేస్తే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చిన ఇవ్వకుండా ఏకంగా చెక్కును చింపేసిన ఘనత %దీ=రా% పార్టీ మాజీ ఎమ్మెల్యే కి దక్కిందని వారు అన్నారు ఇంకా అలాంటి చెక్కులు ఉన్నాయని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు.మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.పేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే 10 సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి తన రేషన్ కార్డులను అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల పేదలకు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్



**మెట్టుపల్లి,సెప్టెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
మేట్ పల్లి పట్టణంలోని శ్రీ హనుమాన్ కమాన్ దుర్గా కమిటీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఈ రోజు అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులుభక్తులు తదితరులు సురభి నవీన్ కుమార్ వారితో పాటు బిజెపి మేట్ పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రి నందకిశోర్,బిజెపి,బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణం ఐలమ్మ విగ్రహంకు ఘన నివాళులు ఆమె ధీరత్వానికి తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ





**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**
నేడు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.భూస్వాములను ఎదురించి దొరల అరాచకాలను తరిమి కొట్టి,నిజాం నిరంకుశ పాలన పై,రజాకార్ల రాక్షసత్వం పై, భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డ్ తాజా మాజీ కాన్సిలర్ శ్రీధర్, లింగారెడ్డి, రజక సంఘ సభ్యులు ధరి, గంగాధర్, రమేష్, భూమయ్య, నాగరాజు, వెంకటేష్, రాజేశం, రమేష్, శ్రీనివాస్, తుక్కారం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ ప్రధాన రోడ్డు అస్తవ్యస్థం

## -రోడ్డు కొరకు వేసిన మట్టి పై వాహన దారుల పాట్లు

## -త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలనీ ప్రజల విజ్ఞప్తి



బషీరాబాద్ గ్రామ పంచాయతీ ముందు ఇరుక్కుపోయిన వాహనం

**బషీరాబాద్ సెప్టెంబర్ 26 ( ప్రజా రిపబ్లిక్ )**
బషీరాబాద్ మండల కేంద్రంలో ని రోడ్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కి అస్తవ్యస్థ%శీ% గా మారిపోయాయి. రోడ్డు పనుల కోసం తీసిన గుంత లో వర్షపు నీరు నిండుకోవడం తో వాహన దారులు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్డు కోసం వేసిన మట్టి లో వాహనాలు ఇరుకోవడం తో వాహన దారుల ఇబ్బందులకు లోనవుతున్నారు. శుక్రవారం వారం గ్రామ పంచాయితీ ముందు లారీ మట్టి లో ఇరుకొని పోయింది. ప్రధాన రోడ్ల కోసం తవ్విన ప్రాంతాలలో నీటి పైపులు పలిగి మురుగు నీరు చేరుతుంది. రోడ్డు పనులను తొందరగా పూర్తి చేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని బషీరాబాద్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27రిపబ్లిక్ న్యూస్**
తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం, ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐ. లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవిగా అవతరించిన బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి సెప్టెంబరు 26 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం, ధనలక్ష్మి అలంకరణ జరిగింది. అనంతరం యోగశాలలో ఉదయదారుల ఆధ్వర్యంలో వివిధ రకాల హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి ,సుగుణ మదనపల్లి ధనలక్ష్మి, శివప్రసాద్ డిపిఓ,బెంగళూరు బసవరాజ్ వేద కృష్ణప్ప, శకుంతల ,చౌడేపల్లి సుశీల, అంజన్ కుమార్ ,పుంగనూరు లబురాం ,గీతా ,దేవిరామిరెడ్డి ప్రగతి, పులిచెర్ల మురళీమోహన్ రెడ్డి, కలికిరి శ్రీనివాసులు,శ్రీలక్ష్మి ములబాగల్ హనుమప్ప, విద్యావతి ,బెంగళూరు బసవరాజ ,హేమాలు ఉభయదారుల వ్యవహరించారు. వారందరికీ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి పవిత్రమైన తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# గంగమ్మ సేవలో ప్రముఖులు





**చౌడేపల్లి సెప్టెంబరు 26 రిపబ్లిక్ న్యూస్** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దసరా మహోత్సవాలలో భాగంగా జరుగుతున్న ధనలక్ష్మి అలంకరణకు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి, అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మిలు, అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం యాగశాలలో జరుగుతున్న హెూమాది కార్యక్రమాలలో భాగస్వాములు చేశారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సత్కరించారు.